


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

25 మంగళవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## జీవో నెంబర్ 97 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి

- ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి రవీందర్



నల్లగొండ- ఆగస్టు 24 ( సత్య నిష్ట):పాలిటెక్నిక్ విద్యార్థులకు నష్టం జరిగేలా తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 97 ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అద్దంకి రవీందర్ డిమాండ్ చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా గ్రీవెన్స్ లో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. పాలిటెక్నిక్, ఐటిఐ సంబంధించిన విద్యా సంస్థలను శక్తి అనే పేరుతో జీవో 97 ను తీసుకువచ్చి పాలిటెక్నిక్, డిప్లమా పూర్తయిన విద్యార్థులకు ఈ సెట్ ద్వారా బీటెక్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరానికి ప్రవేశానికి విద్యార్థులకు ఇబ్బంది అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.కేవలం శిక్షణ నైపుణ్యత కి అవకాశం ఇస్తే సాంకేతిక విద్యను దెబ్బతీసే అవకాశాలు ఉన్నాయనీ , ప్రభుత్వం జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాషపాక శ్రీనివాస్, సురేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జీపీ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

- మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి
- లేదంటే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతాం
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



నల్లగొండ-ఆగస్టు 24 (సత్యనిష్ట) గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ,26వేల కనీస వేతనాన్ని వెంటనే అమలు చేయాలని మల్టీపర్ప విధానాన్ని రద్దు చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతారని యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా జిల్లా కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పొన్న అంజయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాల పారిశుధ్య నిర్వహణ, పన్నుల వసూలు, మంచినీళ్ల సరఫరా వీధిలైట్ల నిర్వహణ చేస్తూ ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాల అమల్లో కీలక భూమిక పోషిస్తున్నా కనీస వేతనాలు లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తామని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని ఆరోగ్య ప్రమాద బీమా కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ రెండున్నర సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను వేధిస్తున్నారని విమర్శించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పోరాడుతుంటే టెంట్ల దగ్గరికి వచ్చి మద్దతిచ్చి పోరాడండి అని ధైర్యం చెప్పిన నేతలే నేడు ముఖ్యమంత్రిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నారని అయినా గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని అన్నారు.జిల్లాలో తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈరోజు రేపు జరిగే దీక్షలతో ప్రభుత్వం దిగిరాకపోతే రాష్ట్రవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు లకపాక రాజు, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, బి గణేష్ యూనియన్ నాయకులు ఎన్ నరసింహ,పి సర్వయ్య, రమేష్, వెంకన్న, ఎ కోటయ్య, సైదులు, బాలమ్మ ,యాదమ్మ వెంకటేశ్వర్లు, శ్రీను నాగయ్య, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## అయోమయంలో మధ్యాహ్న భోజన కార్మికులు

- సిఐటియు జిల్లా నాయకులు ఎస్ కే యాకుబ్



పెండింగ్ బిల్లులు గ్యాస్ బిల్లులు రాక అయోమయంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కె యాకుబ్ ఆవేదన వ్యక్తం చేసారు సోమవారం మండల కేంద్రం కొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్మికుల కార్మిక స్థితి గతులను ఆయన తెలుసుకొని అనంతరం ఆయన విలేకర్ల తో మాట్లడుతూ కార్మికులకు ప్రభుత్వం 2025లో గ్యాస్ లు పొయ్యి సిలిండర్ మీరు తెచ్చుకోండి మీకు బిల్లులు వేస్తామని చెప్పి సంవత్సరం దాటిన గ్యాస్కు ఇంతవరకు బిల్లు వేయకపోవడం బాధాకరమని అన్నారు మంచిగా భోజనాలు వండి పెడుతున్నారు కానీ పెరిగిన ధరలతో పోలిస్తే కార్మికులు తమ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించుకుంటున్నారు ఉల్లిగడ్డలు 60 రూపాయలు కేజీ సన్నవర్ నూనె 195 రూపాయలు కేజీ కందిపప్పు 150 రూపాయలు పెసరపప్పు 145 రూపాయలు ఈ విధంగా నిత్యవసర వస్తువుల తరగతులు పెరగటం మూలాన కార్మికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు మరోపక్క గుడ్డు ప్రభుత్వం ఇస్తున్నది 6 రూపాయలు 6:30 కానీ మధ్యాహ్న భోజన ఏజెన్సీ లు ఏడున్నర ఎనిమిది రూపాయలు పెట్టి కొనవలసిన పరిస్థితి ఉంది, చాలా కాలంగా కూరగాయలు గుడ్లు ప్రభుత్వమే సప్లై చేయాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించడం లేదని అన్నారు మరోపక్క కనీస వేతనం 26,000 ఇస్తామని చెప్పి ఏజెన్సీలకు ఒక్కొక్కరికి 2000 చెప్పుకునే ఈయటం బాధాకరమని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రతినెల కనీస వేతనం ఇవ్వాలని గ్యాస్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీతమ్మ వెంకటరమణ నాగమణి శేషగిరి పాల్గొన్నారు

## పరిమితికి మించి ప్రయాణికులను వాహనాలలో ఎక్కించదు

- విఆర్ పురం ఎస్సై ఎస్కె సాధిక్



విఆర్ పురం-సత్యనిష్ఠ పోలవరం జిల్లా ఆటో నడిపే సమయంలో డ్రైవర్ పక్కన ప్రయాణికులు ఉండకుండా చూసుకోవాలని ఆటోలో పరిమితికి మించి ఎక్కించరాదని ఎస్సై సాధిక్ తెలిపారు వాహనానికి వెనుక వైపు రేడియం స్టిక్కర్లు నాలుగు లైన్లుగా ఎరుపు రంగులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు ప్రయాణికులు పరిమితికి మించి ఆటలో ఉన్నట్లయితే వారిపై ఈ చలానా యాప్ ద్వారా ఫైన్ లు నమోదు చేస్తామన్నారు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కోరారు

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బాక్సులు వాటర్ గ్లాసులు పంపిణీ



కోదాడ - ఆగస్టు 24 (సత్యనిష్ఠ) నియోజకవర్గ పరిధిలోని మునగాల మండలం కోదండ రామపురం గ్రామంలో ప్రైమరీ స్కూల్ లో ఆగస్ట్ 24 సోమవారం ఉదయం ప్రెస్ క్లబ్ కోదాడ నియోజకవర్గం అధ్యక్షు లు, వారి బాబు గడ్డం రుద్రాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా స్కూల్లో విద్యార్థినీలు, విద్యార్థు లకు అంగన్వాడి మరియు ప్రైమరీ పిల్లలకు గడ్డం రుద్రాన్ష్ తోటి విద్యార్థినీ లు, విద్యార్థులు కి, వారి చేతుల మీదుగా చాక్లెట్స్ స్నాక్స్, బాక్సులు, వాటర్ గ్లాసులు వారికి అందజేశారు. మరియు స్కూలు టీచర్స్ కి కూడా ఇచ్చి వారి ఆశీస్సులు పొందారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా హెల్త్ క్యాంప్

- టిఆర్ఎస్ తుంగతుర్తి ఇన్చార్జి కృష్ణ వేణి



తిరుమలగిరి (సత్యనిష్ట స్టేట్ బ్యూరో గౌస్) తుంగతుర్తి నియోజక వర్గ ప్రజలకోసం ఈ నెల 26న న తిరుమల గిరి లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు కృష్ణవేణి ఫౌండేషన్ చైర్మన్,తెలంగాణ రక్షణ సేన నియోజక వర్గ ఇంచార్జి సూరారపు కృష్ణవేణి తెలిపారు, సింధు హాస్పిటల్ హైటెక్ సిటీ వారి ఆధ్వర్యం లో, కృష్ణవేణి ఫౌండేషన్,శంకరయ్య విజ్ఞాన కేంద్రం తో కలిసి చేస్తున్న హెల్త్ క్యాంప్ లో ప్రముఖ వైద్యుల బృందం క్యాన్సర్, కార్డియాక్, గైనిక్ తదితర సమస్యలతో పాటు వివిధ రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని అన్నారు తిరుమల గిరి పట్టణం లోనిత్ ఫాతిమా స్కూల్ లో జరిగే హెల్త్ క్యాంప్ నియోజక వర్గం లో ప్రజలందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు,

## త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం పదవులు ఇవ్వాలి

- ఓట్లు బీసీలవి.. పదవులేమో ఒకే సామాజిక వర్గానిక ?
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్




నల్లగొండ/ హైదరాబాద్-ఆగస్ట్ 24( సత్యనిష్ఠ)

త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద మాట్లాడుతూ బీసీలకు రాజకీయంగా ఏమాత్రం ప్రాధాన్యత,పదవులు లేవని అన్ని పదవులు కూడా ఒకే సామాజిక వర్గానికి చెందినవారు అనుభవిస్తున్నారని బీసీలు కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే సామాజిక న్యాయం అని చెప్తూ పదవులు ఇచ్చే కాడ మాత్రం ఒకే సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. ఒకపక్క బీసీలను పార్టీలో నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు.

# సునంద రైస్ మిల్లు రీ ఓపెనింగ్‌కి పర్మిషన్ ఇవ్వకూడదు

- యమ్ ఆర్ పి ఎస్ అధ్యక్షులు రవి డిమాండ్




**సత్యనిష్ట ఆర్ సి హుజుర్నగర్**

సునంద రైస్ మిల్లు కి రీ ఓపెనింగ్ కు ఎట్టి పరిస్థితి లో అనుమతులు ఇవ్వకూడద ని యమ్ ఆర్పిఎస్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో కార్యక్రమం లో మండల ఎతీజూం అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో ఎంపీడీవోకీ వినతి పత్రం అందించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ నగర్లో లోని ప్రజాఆవాసంలో గల సునంద రైస్ ఇండస్ట్రీస్ వారు ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా ప్రజలకు ఆరోగ్యపరంగా, పొల్యూషన్ పరంగాపరంగా కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇట్టి విషయమై అనేకసార్లు ప్రభుత్వాలకి విన్నవించామని, వారు స్పందించి వెంటనే మిల్లు పై విజిలెన్స్ అధికారులు మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించడం, ప్రభుత్వానికి లెక్కల్లో చూపించని ప్రజాధనం తప్పుడు లెక్కలను గుర్తించి 22 కోట్ల భారీ కుంభకోణానికి పూనుకొని ప్రభుత్వానికి నష్టం కలిగించిన సునంద మిల్లును గుర్తించడం, సంబంధించిన మిల్లు యజమానులపై కేసు కావడం రిమాండికి కూడా పంపడం జరిగింది. ఈ విధంగా ఇన్ని విధాల అవకతవకలకు పాల్పడిన మిల్లుకి ఇక ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వకూడదు అని ప్రజాప్రాణాలు, ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతూ, సునంద మిల్లుని తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేసారు లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో,ప్రజాసంఘాలు, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని అందరి ఆధ్వర్యంలో ధర్నాలకు ప్రజా ఉద్యమాలకు దిగుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎతీజూం మండల ఉపాధ్యక్షుడు దూరే వినోద్, గ్రామ అధ్యక్షుడు పిట్ట వెంకటేష్, జైభీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటే రవి, ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, బచ్చలకూరి నాగార్జున, కొత్తపల్లి మైసయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాల పంపిణీ

- పేద విద్యార్థులకు అండగా స్వర్ణభారతి ట్రస్ట్



**కోదాడ - ఆగస్టు 24 (సత్యనిష్ఠ)** పుస్తక దానం మహాదాన మని కోదాడ ప్రాథమిక పాఠశాల హరిజనవాడ ప్రధానోపాధ్యాయు లు, చిగురుపాటి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్త ఆగీరు మధు పుట్టిన రోజు ను పురస్కరించు కుని పాఠశాల విద్యార్థు లకు ఉచితంగా పుస్తకాలు, నోట్ బుక్స్, స్టేషనరీ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, పేద విద్యార్థుల విద్యకు చేయూత నందిస్తున్న స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలను కొనియాడారు. సుమారు రూ.3,000 విలువ గల నోట్‌బుక్స్, స్టేషనరీ అంద జేయడం అభినంద నీయ మన్నారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సెక్రటరీ జనరల్ చారగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ట్రస్ట్ కోఆర్డి నేటర్ వెంపటి వెంకట రమణ , దేవరశెట్టి శంకర్రావు, ట్రస్ట్ పిఆర్ఐ చీదేళ్ల హనుమంత రావు,, గరినే శ్రీనివాస రావు, చిట్టిప్రోలు నారాయణ, స్వర్ణ భారతి స్వయం సేవ సభ్యులు చల్లా అశోక్, ఎర్ర శ్రీనివాస రావు, బెలిదే అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అంతంపేట పాఠశాల ఉపాధ్యాయుడి డిప్యూటేషన్ పై తల్లిదండ్రుల ఆందోళన

- జిల్లా కలెక్టర్ కు వినతి



**మర్రిగూడ -సత్యనిష్ఠ**

గట్టుపల్ మండలం అంతంపేట ఎంపీపీఎస్ పాఠశాల నుండి ఉపాధ్యాయుడు ఎ. శేఖర్ ను శేరి గూడెం పాఠశాలకు డిప్యూటేషన్ పై పంపించడంపై తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతంపేట గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. తమ పాఠశాల ప్రధానోపాధ్యాయుని సహకారంతో గట్టుపల్ ఎంఈఓ శేఖర్ సార్ ను స్వార్థపూరితంగా బదిలీ చేయించారని ఆరోపించారు. "శేఖర్ సార్ వెళ్లిన నాటి నుండి పిల్లలకు సరిగా పాఠాలు చెప్పేవారు లేరు. చదువు పూర్తిగా దెబ్బతింటోంది. ఈ విషయంపై ఎంఈఓను అడిగేందుకు వెళ్లిన తల్లిదండ్రులపై దురుసుగా మాట్లాడారని వినతి పత్రంలో పేర్కొన్నారు వెంటనే స్పందించి ఎ. శేఖర్ సార్‌ను తిరిగి తమ పాఠశాలకు పంపించాలని, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారికి విచారణకు ఆదేశించారు దీంతో జిల్లా విద్యాశాఖ అధికారి విచారణ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆనంద్ వి అశోక్, ఎల్ ఇస్తారి, డి మల్లేష్ ఎం రాజు ,ఈ కృష్ణ ,ఎం వెంకటయ్య ,టి కోటప్ప, జే,జంగయ్య ,ఏ బిక్షపతి ,ఎం కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రహదారి నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ

- మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట
- ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ - ఆగస్టు 24 (సత్యనిష్ఠ) మారుమూల గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకు రావడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం నడిగూడెం మండలంలోని ఈకే పేట తండా నుండి రామాపురం వరకు లింక్ రోడ్డు నిర్మాణానికి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రూ.3.20 కోట్ల నిధులతో మూడు కిలోమీటర్ల మేర చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ధరావత్ వరలక్ష్మి వెంకటరమణ ఆధ్వర్యంలో మహిళలు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి హారతి ఇచ్చి, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే



పద్మావతి రెడ్డి, రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో కోదాడ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నా మని తెలిపారు, ఈకే పేట తండా--రామాపురం గ్రామాల ప్రజల చిరకాల వాంఛ అయిన బీటీ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ రహదారి నిర్మాణంతో రెండు గ్రామాల ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించేందుకు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు రాకపోకలు సాగించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల కేంద్రం సర్పంచ్, సర్పంచులు దున్న శ్రీనివాస్, భూత్కూరి వెంకటరెడ్డి, విమలపంగు సరోజినీ రంగయ్య, చిర్రా రమ్య నాగేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొక్క బిక్షపతి, ఉప సర్పంచులు బానోతు ప్రమీల, నలమాద వీరబాబు, మందుల నాగార్జున కాంగ్రెస్ పార్టీ నాయకులు, నడిగూడెం మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాజీ వైస్ ఎంపీపీలు గుండు శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివలింగం, పల్లా కళింగ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సైదా నాయక్, బారి వెంకన్న, రవి భార్గవ్, రామారావు, శ్యామ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను గాలికి వదిలేసిన సర్కార్




- సమస్యల వలయంలో పేద విద్యార్థుల విద్యాభ్యాసం
- పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారుల తీరు
- ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్

దామరచర్ల : సత్య నిష్ఠ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలో ఉన్న ఎం ఆర్ ఓ కార్యాలయం ముందు ధర్నా.. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్, వీరన్న మాట్లాడుతూ దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభం అయింది. విద్యాసంస్థలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న విద్యార్థులు పేద సామాజిక వర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ పేద మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా విద్యాధికారులు ప్రభుత్వం విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని స్పష్టంగా తెలుస్తుంది. ముఖ్యంగా ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థినిలకు టాయిలెట్స్ రూమ్స్ లేక అందులో వాటర్ సదుపాయం లేక మండల కేంద్రంలో ఉన్న పాఠశాలలు గాని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలో గాని విద్యార్థినిలు టాయిలెట్స్ వాష్రూమ్స్ వెళ్లాలి అంటే లోకల్ లో ఉన్న వారి ఇండ్లకు స్నేహితుల ఇండ్లకు వెళ్తున్నారు. గతంలో అనేక అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన అధికారులు ఈ ప్రభుత్వాలు పట్టినట్టుగా వివరిస్తున్నారు కావున ఈ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రిలే నిరాహార దీక్షలు, రాస్తారోకోలు అవసరమైతే మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలన్నిటికి బందును కూడా పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు జగన్ ,దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ ,గర్ల్స్ కన్వీనర్ ఝాన్సీ,చంటి,వంశీ,తరుణ్,పవన్,దత్తు,అభి తదితరులు పాల్గొన్నారు.

## సారంపల్లి మల్లారెడ్డి మరణం తీరని లోటు

- ఐదు జిల్లా కమిటీ సంతాపం
- జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య

నల్లగొండ -ఆగస్టు 24 (సత్యనిష్ఠ ) సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, రైతాంగ ఉద్యమ నిర్మాత, రైతు సంఘం అఖిల భారత నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సోమవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. రైతాంగ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో, పేద రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాడటంలో కామ్రేడ్ మల్లారెడ్డి గారు చేసిన కృషి చిరస్మరణీయం. ఆయన మరణం రైతాంగ ఉద్యమానికి, వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య అన్నారు. కామ్రేడ్ మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. సానుభూతి తెలిపిన వారిలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పందెనపల్లి బ్రహ్మచారి ,జిల్లా నాయకులు డి నర్సాజి, భీమగాని గణేష్, తండు వెంకటేశ్వర్లు ,మురళీకృష్ణ,జిట్ట నగేష్, సహద్,రఫీ , నరసింహ తదితరులు ఉన్నారు.

## కేసాని రాజశేఖర్ రెడ్డి మరణించడం చాలా బాధాకరం

- అతని కుటుంబానికి ఎనిమిది లక్షల ఎక్స్రేసియా ఇస్తున్నాను
- నా పుట్టినరోజు వేడుకలను రద్దు చేసుకుంటున్నాను
- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్లగొండ-ఆగస్టు 24 (సత్యనిష్ఠ ) కేసాని రాజశేఖర్ రెడ్డి అనే యువకుడు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించినాడు . ఆ కారణంగా రేపు నా అభిమానులు , పార్టీ కార్యకర్తలు , నాయకులు ఏర్పాటు చేసినటువంటి నా జన్మదిన వేడుకలను నేను రద్దు చేసుకుంటున్నాను . కావున అందరు సహకరించి కేసాని రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ , ఆ కుటుంబానికి 8 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటిస్తున్నాను కంచర్ల భూపాల్ రెడ్డి నల్గొండ మాజీ శాసనసభ్యులు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా నల్గొండ రీజియన్‌లో ప్రత్యేక బస్సులు



నల్గొండ - ఆగస్టు 24 ( సత్య నిష్ఠ) రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా నల్గొండ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని 7 డిపోల నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు రీజినల్ మేనేజర్ తెలిపారు.మహిళలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రాఖీ పండుగ సందర్భంగా స్వస్థలాలకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి నల్గొండ రీజియన్‌లోని వివిధ ప్రాంతాలకు అధిక రద్దీ ఉండే అవకాశం ఉన్నందున అదనపు బస్సులను ఏర్పాటు చేశారు.ఈ మేరకు 27-08-2026న 28 అదనపు బస్సులతో 44 ట్రిప్పులు, 28-08-2026న 54 అదనపు బస్సులతో 115 ట్రిప్పులు నడపనున్నట్లు తెలిపారు.ప్రయాణికులు ఈ ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ రీజినల్ మేనేజర్ కోరారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

- **కరువు పరిస్థితుల్లో తాగునీటి కోసం తక్షణ చర్యలు చేపట్టాలి**
- **విలేకరుల సమావేశంలో కేంద్రం, కర్ణాటక, ఏపీ ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి: జూలకంటి రంగారెడ్డి**




**నల్గొండ – ఆగష్టు 24 ( సత్య నిష్ట):** ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్రంగా మారాయని, చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పాటు బోర్లు కూడా వట్టిపోతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ప్రజలు, పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో నాగార్జునసాగర్ నుంచి సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి దాని పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండలోని సీపీఐ(ఎం) దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో తీవ్రమైన ఎండల కారణంగా నీటి వనరులు ఎండిపోయాయని తెలిపారు. రైతులు వర్షాలపై ఆశతో బోర్ల ఆధారంగా వరి, మెట్ట పంటలు సాగు చేశారని, ప్రస్తుతం నీటి కొరతతో పంటల పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందన్నారు. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 534 అడుగుల వరకు నీరు ఉందని, 34,438 క్యూసెక్కుల వరద నీరు వస్తోందని జూలకంటి తెలిపారు. ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు నిండిన పరిస్థితుల్లో కృష్ణా జలాలను దిగువకు విడుదల చేయించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో చర్చించి నీటిని దిగువకు విడుదల చేసేలా ఒత్తిడి తేవాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)పై కూడా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రాజెక్టులు పూర్తిగా నిండిన తర్వాతే దిగువకు నీటిని విడుదల చేస్తామనే విధానం కాకుండా, వచ్చిన నీటిని దామాషా పద్ధతిలో వినియోగించుకునేలా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా నదిపై ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టుల నుంచి నీటి వినియోగం జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ దిగువ ప్రాంతాల అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కరువు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని నీటి కోసం కేంద్రం, పొరుగు రాష్ట్రాలపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

**నాఎస్ఎల్‌బీసీకి కూడా నీరు విడుదల చేయాలి**

గార్జునసాగర్ ఎడమ కాలువతో పాటు ఎస్ఎల్‌బీసీకి కూడా నీటిని విడుదల చేయాలని జూలకంటి రంగారెడ్డి కోరారు. నల్లగొండ, దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్యను కొంతవరకు పరిష్కరించడంతో పాటు, మార్గమధ్యంలోని చెరువులను నింపేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెరువులు నిండితే భూగర్భజలాలు పెరిగి బోర్ల ద్వారా నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రైతులు కోరుతున్నారని చెప్పారు. ప్రజలు, రైతాంగం, పశువుల తాగునీటి సమస్యను పరిష్కరించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా భావించి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు. సాగర్ ఎడమ కాలువ, ఎస్ఎల్‌బీసీకి తక్షణమే నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

**రైతాంగాన్ని కరువు సంక్షోభం నుంచి కాపాడాలి**

**ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించకుండా ప్రభుత్వం కాలయాపన**

**కృష్ణా జలాల కోసం కేంద్రం, కర్ణాటక ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**

వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. వర్షాలు కురుస్తాయని ఆశించి రైతులు సాగు చేసిన పత్తి, మిర్చి తదితర పంటలు నీటి కొరతతో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించకుండా కాలయాపన చేయడం విచారకరమన్నారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి లభ్యతను పెంచేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం నీటిని పక్క రాష్ట్రాలు వినియోగించుకుంటున్న సమయంలో తెలంగాణకు రావాల్సిన నీటిని ఎందుకు వినియోగించుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)పై ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నీటి వాటాను సాధించాలని కోరారు.

**అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి**

నీటి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి సమగ్రంగా చర్చించాలని వీరారెడ్డి డిమాండ్ చేశారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తెలంగాణకు నీటిని విడుదల చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు.

**ఎస్ఎల్‌బీసీతో చెరువులు నింపాలి**

ఎస్ఎల్‌బీసీ ద్వారా కనీసం 50 చెరువులనైనా నింపి తాగునీటి ఎద్దడిని కొంతవరకు నివారించవచ్చని తెలిపారు. భూగర్భ జలాలు దారుణంగా పడిపోతున్న నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి ప్రజలకు, పశువులకు తాగునీటితో పాటు రైతులకు సాగునీటి ఇబ్బందులు కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందన్నారు.

**రైతులను బెదిరించడం సరికాదు**

నీటి సమస్యకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా రైతుల ప్రైవేట్ బోర్లు, బావులను స్వాధీనం చేసుకుంటామని అధికారులు నోటీసులు ఇవ్వడం, వారిని బెదిరించడం సరికాదని తుమ్మల వీరారెడ్డి అన్నారు. ముందుగా ప్రభుత్వం ఎగువ ప్రాంతాల నుంచి నీటిని తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని, అనివార్య పరిస్థితులు ఏర్పడితే రైతులతో చర్చించి వారి సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తు వీడి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని, రైతాంగాన్ని పంట నష్టాల నుంచి, ప్రజలను తాగునీటి ఇబ్బందుల నుంచి కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) తరఫున డిమాండ్ చేస్తున్నట్లు వీరారెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారీ ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, చినపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సారంపల్లి మల్లారెడ్డి మృతి ఉద్యమానికి తీరని లోటు

- **రైతు ఉద్యమానికి జీవితాంతం సేవలందించిన సీనియర్ నాయకుడు**
- **దొడ్డి కొమురయ్య భవన్‌లో ఘన నివాళులు.. జూలకంటి రంగారెడ్డి**




**నల్గొండ – ఆగష్టు 24 ( సత్య నిష్ట):**తెలంగాణ రైతు సంఘం జాతీయ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సారంపల్లి మల్లారెడ్డి మృతి రైతు ఉద్యమానికి, సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం దొడ్డి కొమురయ్య భవన్‌లో సోమవారం సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి జూలకంటి రంగారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ, వీరేపల్లి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సంతాప సభలో జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. సారంపల్లి మల్లారెడ్డి సుదీర్ఘ అనుభవం కలిగిన సీనియర్ నాయకుడని, నరసంపేట, వరంగల్ ప్రాంతాల్లో ఉద్యమంలో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర స్థాయి బాధ్యతలు చేపట్టారని తెలిపారు. రైతు సంఘం నిర్మాణంలో ప్రత్యక్షంగా పనిచేసి, పార్టీకి అండగా నిలిచారని పేర్కొన్నారు. రైతాంగ సమస్యలపై లోతైన అవగాహనతో ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లిన గొప్ప నాయకుడని కొనియాడారు.

## చిన్నారి సన యాస్మిన్ జ్ఞాపకార్థం అన్నదానం

**మిర్యాలగూడ-- ఆగస్టు 24( సత్య నిష్ఠ) :** జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు జరినా యజ్ధాని దంపతుల కుమార్తే సన యాస్మిన్ పుట్టినరోజు పురస్కరించుకొని ఆవంతీపురంలోని శ్రీ సాయిగురుదత్తా వృద్దాశ్రమంలోని మాతృమూర్తులకూ అన్నదానం చేయడం జరిగింది ఈ సందర్బంగా డా. మునిర్ అహ్మద్ షరీఫ్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చిన్నారి సన యాస్మిన్ జ్ఞాపకార్ధంగా వారి తల్లిదండ్రులు నిరుపేదలకు బట్టలు పంపిణి అన్నదానం చెవిటి మూగ పిల్లల ఆశ్రమం లో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టటం అభినందనీయం అన్నారు జనయేత్రీ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తాజ్ బాబ మాట్లాడుతూ చిన్నారి సన యాస్మిన్ దురదృష్టవత్తు మనల్ని విడిచి వేళ్ళిన



నిరుపేద వృద్దుల ఆకలి తీర్చి వారి ఆశీస్సులు పొందాలని వారి తల్లిదండ్రులు చేసే సేవా కార్యక్రమాల పుణ్యం అమెకూ దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమం లో పోగుల సందీప్ అమీర్అలి సోహెల్ గోపి మాణిక్యం పాల్గొన్నారు.